క్లుప్తంగా

వాలీబాల్ పోటీలు ప్రారంభం



డోర్నకల్: స్థానిక జెడ్పీహెచ్ఎస్ క్రీడా మైదానంలో బుధవారం మండలస్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. డోర్నకల్ ఫ్రెండ్స్ ప్రతినిధి, కాంగ్రెస్ నాయకుడు శీలం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోటీలను సీఐ బి.ఉపేందర్‌రావు, కాంగ్రెస్ నాయకుడు గంగాధర్ ప్రారంభించారు. సీనియర్ ఫుట్‌బాల్ క్రీడాకారుడు భీంరావ్‌ను సీఐ సన్మానించాడు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కృష్ణమూర్తి, తారాచంద్, నాగరాజు, మహేష్, రామారావు, ఖాదర్‌బాబా ఇమ్ము పాల్గొన్నారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం



కురవి: ఉద్యోగులకు బదిలీలు సహజమని చింతపల్లి హైస్కూల్ హెచ్ఎం బానోత్‌శంకర్ అన్నారు. బుధవారం సీరోలు మండలం చింతపల్లి జెడ్పీ హైస్కూల్‌లో ఐదేళ్లుగా హెచ్ఎంగా విధులు నిర్వహించిన ఇస్లావత్ లచ్చిరాం నాయక్ ఇటీవల బదిలీపై వెళ్లగా ఉపాధ్యాయులు, విద్యార్థులు సత్కరించారు. పాఠశాల చైర్మన్ రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీరువా బహూకరణ

తొర్రూరు: డివిజన్ కేంద్రంలోని అంబేడ్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలకు స్థానికురాలు వజినెపల్లి శ్రీదేవి తన జన్మదినాన్ని పురస్కరించుకుని బీరువాను బహూకరించారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజసుకన్య, స్థానికులు వజినెపల్లి అనిల్‌కుమార్, దీప, వినయ్‌కుమార్, మౌనిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఐదు'లో ప్రవేశాలకు దరఖాస్తులు

మరిపెడ/ మరిపెడ రూరల్: గురుకులాల్లో ఐదో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టీఎస్ డబ్ల్యూఆర్ఎస్ గర్ల్స్ నర్సింహులపేట ప్రిన్సిపాల్ సునీత తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ.. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు జనవరి 6వ తేదీ వరకు రూ.100రుసుము చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.

స్ఫూర్తి ప్రదాత డాక్టర్ రాజేందర్‌రెడ్డి



తొర్రూరు: పుట్టిన గడ్డను మరువకుండా సేవ చేస్తున్న ఎన్ఆర్ఐ డాక్టర్ రాజేందర్‌రెడ్డి భావితరాలకు స్ఫూర్తి ప్రదాత అని, రాజేందర్‌రెడ్డి కోడలు, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. రాజేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం డివిజన్ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో కుమారుడు రాజారామ్మోహన్‌రెడ్డి, భార్య ఝాన్సీరెడ్డి, నాయకులు తిరుపతిరెడ్డి, నిరంజన్‌రెడ్డి, ముత్తినేని సోమేశ్వర్‌రావు, హామ్యానాయక్, సంతోష్, సోమ రాజశేఖర్, శ్రావణ్, కౌన్సిలర్ తూనం రోజా పాల్గొన్నారు.

ఎంపీలకు శుభాకాంక్షలు



కేసముద్రం: హైదరాబాద్‌లో ఎంపీ మాలోతు కవిత, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రలను బుధవారం కేసముద్రం మండలానికి చెందిన మాజీ సర్పంచ్ కన్నె యాకయ్యగౌడ్, మోడెం రవిందర్‌గౌడ్, రాజేష్‌గౌడ్ కలిసి, పూల బోకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా కేసముద్రం మండల గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను విజ్ఞప్తి చేయగా, రూ.20లక్షలను మంజూరు చేసినట్లు కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు చిర్ర యాకాంతంగౌడ్, ప్రధాన కార్యదర్శి చీకటి వెంకట్రాం నర్సయ్య, కోశాధికారి ఊట్కూరి అశోక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మూఢనమ్మకాలపై కళాజాతా

దంతాలపల్లి: మూఢనమ్మకాలు నమ్మి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని ఎస్సై రమేష్‌బాబు అన్నారు. మండలంలోని వేములపల్లి గ్రామంలో జిల్లా పోలీస్ అధికారి ఆదేశాల మేరకు మూఢనమ్మకాలపై బుధవారం కళాజాతా నిర్వహించారు.

విజ్ఞాన జ్యోతి సావిత్రిబాయి పూలే

సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడుతూ.. సమాజంలో ఉన్న అసమానతలు, కుల, మత, లింగ వివక్షను రూపుమాపడం కోసం అందరికీ విద్య అందేలా చేసిన విజ్ఞానజ్యోతి సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. స్త్రీ అభ్యుదయవాది, అణగారినవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సంఘ సంస్కర్త, రచయిత్రి సావిత్రిబాయి అని ఆమె చేసిన సేవలను కొనియాడారు.

- సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్: సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేస్తున్న సబ్ రిజిస్ట్రార్ తస్లీమా



మహబూబాబాద్ అర్బన్: నివాళులర్పిస్తున్న డీఎస్పీ, ఉపాధ్యాయ బృందం



నెహ్రూసెంటర్: సావిత్రిబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఎస్పీ నాయకులు



మరిపెడ రూరల్: గాలివారిగూడెం యూపీఎస్‌లో..



మహబూబాబాద్ అర్బన్: సావిత్రి బాయి పూలే వేషధారణలో బాలికలు



కేసముద్రం విలేజ్‌లోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్‌లో..



డోర్నకల్: మైనారిటీ బాలికల పాఠశాలలో..



మహబూబాబాద్ రూరల్: పర్వతగిరి ఎంపీపీఎస్‌లో..



గూడూరు: మచ్చర్ల ప్రాథమిక పాఠశాలలో..



గార్ల: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



బయ్యారం: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..



దంతాలపల్లి: వాల్యాతండా ఎంపీపీఎస్‌లో..



కురవి: కందికొండలో..



మహబూబాబాద్ అర్బన్: మహిళా ఉపాధ్యాయులకు సన్మానం..

గుడుంబా స్థావరాలపై దాడులు

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అనంతారం, రాంసింగ్ తండా, సుందరయ్యనగర్ కాలనీలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించామని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జి.చిరంజీవి బుధవారం తెలిపాడు. 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, 50 కిలోల బెల్లం, 15 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని ఎడ్ల పగడయ్య, ఎడ్ల ఎల్లాబాయ్, అజ్మీర శ్రీనుపై కేసులు నమోదు చేసినట్లు తెలిపాడు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై కృష్ణమూర్తి, డీటీఎఫ్ ఎస్సై హరీశ్, హైదరాబాద్ ఎస్టీఎఫ్ సీఐ జి.వెంకట్రాంరెడ్డి, ఎస్సై శివకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

2 క్వింటాళ్ల బెల్లం, 30 కేజీల పటిక స్వాధీనం

గార్ల: గార్లలోని కిరాణ దుకాణంలో అక్రమంగా నిల్వ ఉంచిన 2క్వింటాళ్ల బెల్లం, 30 కేజీల పటికను స్వాధీనం చేసుకొని దుకాణం యజమాని నల్లమాసు వెంకన్నపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్.జీనత్‌కుమార్ బుధవారం తెలిపాడు.

రెగ్యులరైజ్ చేయాలి

మహబూబాబాద్ అర్బన్: రాష్ట్రంలో విద్యాశాఖలో సర్వశిక్షా అభియాన్‌లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు గార్ల పాటి ఉమాకర్ రెడ్డి, పులి దేవేందర్ అన్నారు. హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో బుధవారం టీపీసీసీ అధికార ప్రతినిధి, పీఆర్టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

రసాభాసగా సోషల్ ఆడిట్

చిన్నగూడూరు: మండల కేంద్రంలోని గ్రామపంచాయతీల్లో ఉపాధి హామీ పనులపై చేపట్టిన సోషల్ ఆడిట్ సమావేశం బుధవారం రసాభాసగా సాగింది. గ్రామస్తులకు ఎటువంటి సమాచారం లేకుండానే సోషల్ ఆడిట్ నిర్వహించడం వెనుక ఆంతర్యం ఏంటని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

దరఖాస్తు చేసుకుంటే చర్య తీసుకుంటాం

● ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

నెల్లికుదురు: మండలంలోని వివిధ గ్రామాల్లో భూకబ్జాలకు గురైన బాధితులు ప్రజాపాలన కార్యక్రమంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్‌లో కబ్జాకు గురైన భూమి ఆధారాలతో దరఖాస్తులు చేసుకుంటే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ కోరారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రాంభించి మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 9ఏళ్ల పాలనలో విసుగెత్తిన ప్రజలకు గ్యారంటీలను అందించేందుకే ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, వైస్ఎంపీపీ జెల్ల వెంకటేష్, ఎంపీడీఓ శేశాద్రి, ఏఓ రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు వాణి శ్రీనివాస్, కోఆప్షన్ మెంబర్ రహమాన్ పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

గూడూరు: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మురళీనాయక్ కోరారు. మండలంలోని మట్టెవాడలో బుధవారం జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణను ఆయన ప్రారంభించారు.



నెల్లికుదురు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీనాయక్

కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ ఎండి. ఖాసీం, సర్పంచ్ ఈసం సంధ్యారాణి, జిల్లా అధికారి సూర్యనారాయణ, ఎంపీడీఓ రోజారాణి, ఏఓ రాకేష్, సీఐ ఫణిధర్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమం కాంగ్రెస్ లక్ష్యం

మహబూబాబాద్ రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం పేదలందరి సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. మండలంలోని కంబాలపల్లి గ్రామసభకు హాజరయ్యారు. కార్యక్రమంలో సభలో సర్పంచ్ సంద ఈరన్న, ఉపసర్పంచ్ చీరిక వేణురెడ్డి, అధికారి సూర్యనారాయణ పాల్గొన్నారు. గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15న ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని కోరుతూ ఎమ్మెల్యే మురళీనాయక్‌కు ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ బుధవారం వినతిపత్రం అందజేశారు.

విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న అశోక్

కురవి: పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలని సైకాలజిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. బుధవారం మండలంలోని నేరడ గ్రామంలోని మోడల్ స్కూల్‌లో ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ సైకాలజిస్టుల సంఘం సహకారంతో ప్రేరణ కార్యక్రమంలో భాగంగా ఎస్సెస్సీ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుణ, సైబర్‌క్రైం ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, విశ్వేశ్వరయ్య వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ షేక్ జానీ, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ జిల్లా అధ్యక్షుడు కొండబత్తుల ఈశ్వర్‌ప్రసాద్, అడ్వకేట్ యాదగిరి, ఉపాధ్యాయులు వెంకటకృష్ణ, రజిత, రాంనర్సయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

సంఘాల క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీఎస్పీ సత్యనారాయణ, తదితరులు

మహబూబాబాద్ రూరల్: భక్తి మనిషిని సన్మార్గంలో పయనింపజేస్తుందని డీఎస్పీ తీర్థాల సత్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీపెద్దమ్మతల్లి భక్తి గీతాల సీడీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆలయ ప్రాంగణంలో బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ గుండెల రాజు ఆధ్వర్యంలో జరిగిన సభలో డీఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని పెద్దమ్మతల్లి ఆలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రమేశ్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేశ్, చైర్మన్ సారయ్య ఉన్నారు.

పద్మమిత్ర క్యాలెండర్..

పద్మ మిత్ర క్యాలెండర్‌ను పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేశ్వర్లు, ఆలయ చైర్మన్ ములక కృష్ణమూర్తి, అశోక్, ఈశ్వర్ ప్రసాద్ పాల్గొన్నారు.

పల్లెప్రకృతి వనం ధ్వంసం

కురవి: సీరోలు మండలం కొత్తూరు(సీ) గ్రామ శివారులోని గుజిలి తండా సమీపంలో ఉన్న పల్లెప్రకృతి వనం బుధవారం ధ్వంసం అయింది. దీనిపై పంచాయతీ కార్యదర్శి సీరోలు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇదే విషయమై సీరోలు ఎస్సై విజయ్‌రాంకుమార్‌ను వివరణ కోరగా ఫిర్యాదులో సర్వేనంబర్ లేనందున పూర్తి వివరాలతో ఫిర్యాదు చేస్తే విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపాడు. పచ్చని పల్లె ప్రకృతి వనాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

ఉద్యమకారులను ఆదుకోవాలి

కేసముద్రం: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారంగా ఉద్యమకారులమైన తమను ఆదుకోవాలంటూ బుధవారం ఇనుగుర్తి మండల కేంద్రంలో గల తహసీల్దార్ కార్యాలయంలో పింగిలి శ్రీను, రఘుపతి, సట్ల బిక్షపతి, లింగ్యానాయక్, సోంరెడ్డి, జంపయ్య, గండు నాగన్న, లింగాల నర్సయ్య వినతి పత్రం అందజేశారు.

విగ్రహ ప్రతిష్ఠాపన

నెల్లికుదురు: మండలంలోని రత్తిరాంతండాలో బుధవారం సర్పంచ్ గుగులోతు బిక్కునాయక్ ఆధ్వర్యంలో తండావాసుల సహకారంతో ఆంజనేయ స్వామి నూతన విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. వేదమంత్రాల మధ్య మేళతాళాల నడుమ హోమాలు నిర్వహించి ఆంజనేయస్వామి విగ్రహాన్ని వైభవోపేతంగా ప్రతిష్ఠించారు.

అన్నదానం

కేసముద్రం: హంగర్ రిలీఫ్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు బోగోజు నాగేశ్వరాచారి పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, చాటర్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, శ్రీరాములు పాల్గొన్నారు.

పరామర్శ

కురవి: సీరోలు గ్రామంలో ఇటీవల నాయిని రామకృష్ణారెడ్డి మృతి చెందాడు. ఈమేరకు మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించాడు. ఆయన వెంట ఎంపీటీసీ తేజావత్ బోజ్యానాయక్, వెంకన్న, వెంకన్న, గోపన్న, మల్లయ్య, సహదేవ్, వీరన్న పాల్గొన్నారు.

దోర్నకల్: రాజకీయ నాయకులంతా ప్రతీ రోజూ దినపత్రికలు చదవడం అలవాటు చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే డెస్ రెడ్యానాయక్ సూచించాడు. మండలంలోని వెన్నారం సర్పంచ్ బోయిన వెంకన్న ఇటీవల అనారోగ్యానికి గురై శస్త్ర చికిత్స చేయించుకున్నారు. బుధవారం వెంకన్నను పరామర్శించాడు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నున్నా రమణ, ఎంపీపీ ధరంసోత్ బాలు, మున్సిపల్ చైర్మన్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం, పీఏసీఎస్ చైర్మన్ బిక్షంరెడ్డి పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలతోనే దిగుబడి

మరిపెడ రూరల్: నాణ్యమైన విత్తనాలతోనే పంట అధిక దిగుబడి వచ్చి రైతుకు లాభం చేకూరుతుందని తానంచర్ల ఎంపీటీసీ సభ్యులు గుగులోతు రమేష్‌నాయక్ అన్నారు. మండలంలోని తానంచర్ల రెవెన్యూ పరిధిలోని కోమటికుంట తండాకు చెందిన రైతు గుగులోతు కాశీరామ్ సాధిక-333 మిర్చితోటను కంపెనీ నిర్వాహకులతో కలిసి ఎంపీటీసీ బుధవారం పరిశీలించాడు. కార్యక్రమంలో సౌత్ ఇండియా ఎండీ రామకృష్ణ, రైతులు పాపులాల్, గుగులోతు మోహన్, గుగులోతు రెడ్డి, నరేష్, నాగనాయక్, జోగయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'ప్రజాపాలన'

కురవి: ప్రజాపాలన కార్యక్రమంలో కురవి, సీరోలు మండలాల్లో బుధవారం కొనసాగింది. కార్యక్రమంలో ఎంపీడీఓ సరస్వతీ, తహసీల్దార్ సునీల్‌రెడ్డి, ఏఓ మంజుఖాన్ పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: ఆరు గ్యారంటీతో పేదలకు చేయూత అందించవచ్చని జెడ్పీటీసీ సభ్యురాలు తేజావత్ శారద అన్నారు. మూలమర్రితండా, తానంచర్ల, బీచ్‌రాజ్‌పల్లి, బాల్యతండా, దంటకుంటతండా, పురుషోత్తమాయగూడెంలో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ కేలోతు ధన్‌సింగ్, ఎంపీఓ పూర్ణచందర్‌రెడ్డి, సర్పంచులు పాల్గొన్నారు.

డోర్నకల్: మండలంలోని ముల్కలపల్లి, తోడేళ్లగూడెం, మల్లాయికుంటతండా, ఫకీరాతండా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి నారాయణమూర్తి, తహసీల్దార్ నాగభవాని, సర్పంచులు, ఎంపీఓ మున్వర్ అలీ పాల్గొన్నారు.

చిన్నగూడూరు: మండల కేంద్రంతోపాటు ఉగ్గంపల్లి గ్రామ పంచాయతీల్లో గ్రామసభల్లో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహబూబ్ అలీ, విద్యుత్‌శాఖ ఏఈ నవ్య, ఎంపీఓ యాకయ్య పాల్గొన్నారు.

దంతాలపల్లి: గ్యారంటీ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వరరెడ్డి అన్నారు. పెద్దముప్పారం గ్రామంలో సర్పంచ్ నూకల హిమబిందుతో కలిసి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభించారు.

గార్ల: మండలంలోని 20 గ్రామ పంచాయతీల్లో నేటితో ప్రజాపాలన గ్రామసభలు ముగిసినట్లు ఎంపీడీఓ రవీందర్ బుధవారం తెలిపాడు. 9,831 దరఖాస్తు వచ్చినట్లు తెలిపాడు. మిగిలిన వారు ఈనెల 6 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కాగా మండలంలో నిర్వహించిన గ్రామసభలను జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు పరిశీలించాడు.



మరిపెడ రూరల్: మూలమర్రితండాలో దరఖాస్తులు స్వీకరణ..

బయ్యారం: మండలంలోని వెంకట్రాంపురం, బాలాజీపేట, గౌరారం, గురిమెళ్ల గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఇమ్మానుయల్, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, సర్పంచులు పాల్గొన్నారు.

పెద్దవంగర: ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అన్నారు. మండలంలోని అవుతాపురం, వడ్డెకొత్తపల్లి, పోచంపల్లి, కొరిపల్లి గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహేందర్, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, ఎంపీఓ సత్యనారాయణ, పాల్గొన్నారు.

రాములోరి అక్షింతల పంపిణీ



మహబూబాబాద్ రూరల్: అక్షింతల శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



కురవి: శ్రీరాముడి అక్షింతలతో ర్యాలీ చేస్తున్న భక్తులు

అయోధ్యలో శ్రీరామ ప్రాణప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని శ్రీరామ అక్షింతలు ఇంటింటికీ పంపిణీ చేశారు. శ్రీరామ చంద్రస్వామి అక్షింతలతో శ్రీరామ భక్తులు భారీ ర్యాలీ నిర్వహించారు.

- మహబూబాబాద్ రూరల్/కురవి/గార్ల/మరిపెడ రూరల్/ కేసముద్రం



గార్ల: అక్షింతల ఊరేగింపు నిర్వహిస్తున్న రామభక్తులు

ఉపాధి చట్టంపై దాడిని వ్యతిరేకించండి



నెహ్రూసెంటర్: గ్రామీణ ఉపాధి హామీకి ఆధార్‌ను తప్పనిసరి చేయడమంటే చట్టంపైనే దాడి చేయడమే అని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు జి.నాగయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ చట్టంపై మోదీ ప్రభుత్వం ఇటీవల తీసుకున్న చర్యను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఆధార్ కార్డు ప్రాతిపదిక చెల్లింపు వ్యవస్థకు తప్పనిసరిగా ముడిపెట్టడాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని లేని ఎడల పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు రాజన్న, రాజు, సోమయ్య, వీరయ్య పాల్గొన్నారు.